# కరెంట్ అఫైర్స్

1. తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ బ్రాండ్ అంబాసిడర్‌గా నియమితుడైన అయిదేళ్ల బాలుడు ఎవరు? (2018, ఫిబ్రవరి 4న హైదరాబాద్ జలసౌధలో నిర్వహించిన ఇంజినీర్ల సమావేశంలో నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు సమక్షంలో ఈ బాలుడు రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టులపై 20 నిమిషాలపాటు అనర్గళంగా మాట్లాడి, అబ్బురపరిచాడు. ఈ నేపథ్యంలో ఈ విద్యార్థిని నీటిపారుదల శాఖ బ్రాండ్ అంబాసిడర్‌గా నియమిస్తున్నట్లు మంత్రి ప్రకటించారు. ఈ బాలుడు ఖమ్మం జిల్లా చింతకాని మండలం పందిళ్లపల్లి గ్రామానికి చెందినవాడు.)

ఎ) శ్రావణ్ బి) నేహాల్ సి) నితిన్ డి) నిఖిల్

2. 2018 ఫిబ్రవరిలో ఏ దేశంలో తొలిసారిగా ఆంగ్లం-తమిళం పదకోశాన్ని 4 వేల పదాలతో విడుదల చేశారు? (ఆంగ్లం, చైనీస్, మాలెలతోపాటు తమిళం కూడా ఈ దేశంలో నాలుగో అధికార భాషగా ఉంది.)

ఎ) శ్రీలంక బి) సింగపూర్ సి) నేపాల్ డి) చైనా

3. ఏ దేశ వాయుసేనకు నాయకత్వం వహిస్తున్న జనరల్ డేవిడ్ ఎల్ గోల్డ్ ఫెయిన్ 2018, ఫిబ్రవరి 3న భారత స్వదేశీ తయారీ 'తేజస్' యుద్ధ విమానంలో విహరించారు? (గోల్‌ఫెయిన్ మూడు రోజుల భారత పర్యటనలో భాగంగా ఈ ఘటన చోటు చేసుకుంది.)

ఎ) అమెరికా బి) ఫ్రాన్స్ సి) రష్యా డి) జర్మనీ

4. పరీక్షల్లో ఒత్తిడిని అధిగమిస్తూ, విద్యార్థులు తమ ఉజ్వల భవితకు ఎలా బాటలు వేసుకోవాలో వివరిస్తూ 'ఎగ్జామ్ వారియర్స్' పేరిట పుస్తకాన్ని ఎవరు రచించారు? (2018, ఫిబ్రవరి 3న ఈ పుస్తకాన్ని విదేశీ వ్యవహారాల మంత్రి సుష్మా స్వరాజ్, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి ప్రకాష్ జావడేకర్ దిల్లీలో ఆవిష్కరించారు.)

ఎ) ఎం. వెంకయ్యనాయుడు బి) రామ్‌నాథ్ కోవింద్
సి) రాహుల్ గాంధీ డి) నరేంద్ర మోదీ

5. 'ముగ్గురు జననీ జనకుల' విధానం ఆధారంగా ఏ దేశంలో తొలి సంతానోత్పత్తికి 2018 ఫిబ్రవరిలో ఆమోదం తెలిపారు?

ఎ) చైనా బి) అమెరికా సి) బ్రిటన్ డి) జపాన్

6. సుప్రీంకోర్టులో న్యాయమూర్తులకు కేసుల కేటాయింపునకు సంబంధించిన రోస్టర్ విధానాన్ని ఏ రోజు నుంచి అమల్లోకి తెస్తున్నట్లు భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దీపక్ మిశ్రా ప్రకటించారు?

ఎ) 2018, ఫిబ్రవరి 1 బి) 2018, ఫిబ్రవరి 3
సి) 2018, ఫిబ్రవరి 5 డి) 2018, ఫిబ్రవరి 7

7. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తొలిసారి కాంగ్రెస్ ఉభయ సభలను ఉద్దేశించి (స్టేట్ ఆఫ్ ది యూనియన్ అడ్రస్) ఏ రోజున ప్రసంగించారు? (అమెరికాలో ప్రతిభ ఆధారిత వలస వ్యవస్థను తీసుకురావాలని ఈ సందర్భంగా ట్రంప్ పిలుపునిచ్చారు.)

ఎ) 2018, జనవరి 20 బి) 2018, జనవరి 31 సి) 2018, ఫిబ్రవరి 2 డి) 2018, ఫిబ్రవరి 4

8. ఇండియా ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీ – 2018 మహిళల సింగిల్స్ విజేత? (ఈ టోర్నీని దిల్లీలో నిర్వహించారు).

ఎ) బీవెన్ జాంగ్, అమెరికా బి) గ్రేసియాపోలి, ఇండోనేషియా
సి) పీవీ సింధు, భారత్ డి) క్రిస్ పెడర్సన్, డెన్మార్క్

9. ఏ రాష్ట్రంలో ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్) ను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటిస్తూ 2018, జనవరి 30న కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది.

ఎ) ఆంధ్రప్రదేశ్ (మంగళగిరి) బి) మహారాష్ట్ర (నాగ్‌పూర్)
సి) పశ్చిమ బంగ (కళ్యాణి) డి) అన్నీ

**10.** ఒంగోలు ట్రిపుల్ ఐటీకి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల ఎవరి పేరు పెట్టింది?

ఎ) నందమూరి తారకరామారావు
బి) డాక్టర్ బీఆర్ అంబేడ్కర్
సి) డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలామ్
డి) మౌలానా అబుల్ కలాం ఆజాద్

**11.** బడ్జెట్ సమావేశాల ప్రారంభం సందర్భంగా రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ పార్లమెంట్ ఉభయసభల సభ్యులను ఉద్దేశించి పార్లమెంట్ సెంట్రల్ హాల్‌లో ఏ రోజున ప్రసంగించారు?

ఎ) 2018, జనవరి 29
బి) 2018, జనవరి 30
సి) 2018, జనవరి 31
డి) 2018, ఫిబ్రవరి 1

**12.** దేశవ్యాప్తంగా పల్స్ పోలియో – 2018 కార్యక్రమాన్ని ఏ రోజున నిర్వహించారు? (దేశవ్యాప్తంగా 17 కోట్ల మంది అయిదేళ్లలోపు పిల్లలకు పోలియో చుక్కలు వేసే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు).

ఎ) 2018, జనవరి 7
బి) 2018, జనవరి 14
సి) 2018, జనవరి 21
డి) 2018, జనవరి 28

**13.** కింది అంశాల్లో సరైనవి గుర్తించండి.

1) సుప్రీంకోర్టు, హైకోర్టుల ప్రధాన న్యాయమూర్తులు, న్యాయమూర్తుల వేతనాల పెంపు అమల్లోకి వచ్చింది. పార్లమెంటు ఆమోదించిన బిల్లుపై రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ 2018, జనవరి 30న ఆమోదముద్ర వేశారు.

2) సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి నెలవారీ వేతనం రూ. లక్ష నుంచి రూ. 2.80 లక్షలకు పెరిగింది.

3) సుప్రీంకోర్టు న్యాయమూర్తులు, హైకోర్టుల ప్రధాన న్యాయమూర్తుల వేతనాలు రూ. 90 వేల నుంచి రూ. 2.50 లక్షలకు పెరిగాయి. హైకోర్టుల న్యాయమూర్తుల వేతనాలు రూ. 80,000 నుంచి రూ. 2.25 లక్షలకు పెరిగాయి.

4) పెరిగిన వేతనాలు ఏడో వేతన సంఘం సిఫారసులకు అనుగుణంగా 2016, జనవరి 1 నుంచి అమల్లోకి వస్తాయి. న్యాయమూర్తులకు కొన్ని భత్యాలు కూడా పెంచారు.

ఎ) 1, 2, 3
బి) 1, 2, 4
సి) 1, 3, 4
డి) అన్నీ

**14.** 2018 గణతంత్ర దినోత్సవం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం 'అశోకచక్ర' పురస్కారాన్ని ఎవరికి ప్రకటించింది? (2017, నవంబరులో జమ్మూ కశ్మీర్‌లో ఉగ్రవాదులతో జరిగిన పోరాటంలో ఈయన అమరుడయ్యాడు).

ఎ) రాములస్ విరేకర్
బి) జ్యోతి ప్రకాష్ నిరాలా
సి) మానస్‌బిహారీ వర్మ
డి) విక్రమ్ చంద్ర ఠాకూర్

**15.** జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఏ రోజున నిర్వహిస్తారు?

ఎ) జనవరి 23
బి) జనవరి 24
సి) జనవరి 25
డి) జనవరి 26

**16.** 2018, ఫిబ్రవరి 5న ఏ దేశంలో అత్యవసర పరిస్థితి ప్రకటించారు? (రాజకీయ ఖైదీలను విడుదల చేయాలని, అనర్హత వేటుకు గురైన విపక్ష ఎంపీల సభ్యత్వాలను పునరుద్ధరించాలన్న సుప్రీంకోర్టు ఆదేశాల అమలుకు ససేమిరా అంటున్న ఆ దేశాధ్యక్షుడు అబ్దుల్లా యమీన్ 15 రోజుల పాటు అత్యవసర పరిస్థితి విధించారు).

ఎ) మయన్మార్
బి) బంగ్లాదేశ్
సి) ఇండోనేషియా
డి) మాల్దీవులు

### జవాబులు

1–బి; 2–బి; 3–ఎ; 4–డి; 5–సి; 6–సి; 7–బి; 8–ఎ; 9–డి; 10–సి; 11–ఎ; 12–డి; 13–డి; 14–బి; 15–సి; 16–డి.

### అండర్ - 19 క్రికెట్ ప్రపంచకప్

* అండర్ – 19 క్రికెట్ ప్రపంచకప్ విజేతగా భారత్ నిలిచింది. 2018, ఫిబ్రవరి 3న న్యూజిలాండ్‌లోని మౌంట్ మౌంగానుయ్‌లో జరిగిన ఫైనల్లో భారత యువ జట్టు 8 వికెట్ల తేడాతో ఆస్ట్రేలియాపై విజయం సాధించింది.

* మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ మన్ జోత్‌కల్రా (101 పరుగులు, నాటౌట్). మ్యాన్ ఆఫ్ ద సిరీస్ శుభమన్ గిల్.
* భారత జట్టు కెప్టెన్‌గా పృథ్వీషా వ్యవహరించాడు.
* తాజా గెలుపుతో భారత్ నాలుగు అండర్ – 19 ప్రపంచకప్‌లు నెగ్గినట్లయ్యింది. దీంతో ఈ టైటిల్‌ను అత్యధికసార్లు నెగ్గిన జట్టుగా నిలిచింది. మూడు టైటిళ్లతో ఆస్ట్రేలియా రెండో స్థానంలో ఉంది.
* గతంలో 2000లో మహ్మద్ కైఫ్ కెప్టెన్సీలో, 2008లో విరాట్ కోహ్లీ నేతృత్వంలో, 2012లో ఉన్ముక్త్ చంద్ కెప్టెన్సీలో భారత్ అండర్ – 19 ప్రపంచకప్ విజేతగా నిలిచింది.
* తాజా ప్రపంచకప్‌లో భారత్ ఆడిన ఆరు మ్యాచ్‌లలోనూ విజయం సాధించడం గమనార్హం.
* టోర్నీలో అత్యధిక వికెట్లు (14) తీసుకున్న ముగ్గురు బౌలర్లలో ఒకడిగా భారత బౌలర్ అనుకుల్ రాయ్ నిలిచాడు.
* అండర్ – 19 ప్రపంచకప్ గెలిచిన జట్టు సభ్యులకు బీసీసీఐ ఒక్కొక్కరికీ రూ. 30 లక్షల చొప్పున నజరానా ప్రకటించింది. కోచ్ రాహుల్ ద్రవిడ్‌కు రూ. 50 లక్షల నజరానా ప్రకటించింది. ఫీల్డింగ్ కోచ్ అభయ్ శర్మ, బౌలింగ్ కోచ్ పారస్ మాంబ్రెలకు రూ. 20 లక్షల చొప్పున ప్రకటించింది.

## మేడారం జాతర

* తెలంగాణలో కుంభమేళాగా పేరుగాంచిన మేడారం జాతర 2018, జనవరి 31న ఘనంగా ప్రారంభమైంది. జాతరలో తొలి ఘట్టంగా కన్నెపల్లి నుంచి సారలమ్మను, మహబూబాబాద్ జిల్లా గంగారం మండలం పూనుగొండ్ల నుంచి పగిడిద్ద రాజును, ఏటూరు నాగారం మండలం కొండాయి నుంచి గోవిందరాజును తీసుకొచ్చి గద్దెలపై ప్రతిష్ఠించారు.
* మేడారం జాతరలో రెండో రోజు అయిన ఫిబ్రవరి 1న చిలుకలగుట్ట నుంచి సమ్మక్క దేవతను తీసుకొచ్చి గద్దెపై కొలువు దీర్చారు. ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి రమణ్‌సింగ్ వనదేవతలను దర్శించుకుని నిలువెత్తు బంగారాన్ని (బెల్లం) సమర్పించారు.
* ఫిబ్రవరి 2న ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయుడు, ముఖ్యమంత్రి కేసీఆర్ విడివిడిగా జాతరకు హాజరయ్యారు. ముఖ్యమంత్రి హోదాలో కేసీఆర్ తొలిసారిగా జాతరకు హాజరై వనదేవతలకు పూజలు నిర్వహించారు. వచ్చే జాతరకల్లా రూ. 200 కోట్లతో మేడారాన్ని అభివృద్ధి చేస్తామని ఈ సందర్భంగా కేసీఆర్ వెల్లడించారు.
* నాలుగు రోజులపాటు జరిగిన సమ్మక్క- సారలమ్మ మహా జాతర ఫిబ్రవరి 3న ఘనంగా ముగిసింది. తల్లుల వనప్రవేశంతో ద్వైవార్షిక మహాక్రతువు పరిపూర్ణమైంది. జాతరకు 1.25 కోట్లమంది భక్తులు వచ్చినట్లు అధికారులు వెల్లడించారు.

## సంపన్న దేశాల్లో ఆరోస్థానంలో భారత్

* న్యూవరల్డ్ వెల్త్ రూపొందించిన నివేదిక ప్రకారం ప్రపంచంలో అత్యంత సంపన్న దేశాల్లో భారత్‌కు ఆరోస్థానం దక్కింది. నివేదిక ప్రకారం తొలి అయిదు అత్యంత సంపన్న దేశాలుగా అమెరికా, చైనా, జపాన్, బ్రిటన్, జర్మనీ ఉన్నాయి.
* 2017లో అత్యధికంగా సంపద పెరిగిన దేశాల్లో భారత్‌దే అగ్రస్థానం కావడం విశేషం. 2016లో భారత సంపద 6,584 బిలియన్ డాలర్లు ఉండగా, 2017లో 25% పెరిగి, 8,230 బి. డాకు చేరుకుంది. సంపద వృద్ధిలో చైనాకు (22%) రెండోస్థానం దక్కింది. ఇక ప్రపంచ సంపద 12 శాతం వృద్ధి చెందింది.
* సంపన్నుల సంఖ్య విషయంలో మన దేశం తొమ్మిదోస్థానంలో ఉంది. భారత్ 3,30,400 మంది సంపన్నులకు (హెచ్‌ఎన్‌డబ్ల్యూఐ) నిలయంగా ఉంది. నికర సంపద 10 లక్షల డాలర్లు (సుమారు రూ. 6.5 కోట్లు) లేదా అంతకు మించి కలిగి ఉన్న వారిని హెచ్‌ఎన్‌డబ్ల్యూఐలుగా పరిగణిస్తారు. 50,47,400 మంది సంపన్నులతో అమెరికా అగ్రస్థానంలో నిలిచింది.
* భారత్‌లో 119 మంది కుబేరులు ఉన్నారు. ఈ విషయంలో భారత్ మూడోస్థానంలో ఉండగా అమెరికా, చైనా తొలి రెండు స్థానాల్లో నిలిచాయి. 100 కోట్ల డాలర్లు (దాదాపు రూ. 6,500 కోట్లు) లేదా అంతకు మించి సంపద ఉంటే కుబేరులుగా (బిలియనీర్స్) పరిగణిస్తారు.

## ప్రపంచ వినాశనం రెండు నిమిషాల దూరంలో

ప్రపంచ వినాశనం అత్యంత దగ్గర పడుతోందనడానికి సూచికగా 'డూమ్స్ డే క్లాక్'లో నిమిషాల ముల్లును 2018, జనవరిలో 30 సెకన్లపాటు ముందుకు జరిపారు. మానవాళి తమ మతిలేని చర్యల వల్ల ప్రపంచ వినాశనానికి చేజేతులా ఎంత దగ్గరగా వెళ్తోందో

హెచ్చరించేందుకు అమెరికా శాస్త్రవేత్తలు 1947లో ఏర్పాటు చేసిందే ఈ డూమ్స్‌డే గడియారం. ప్రస్తుతం డూమ్స్ డే క్లాక్‌లో సమయం రాత్రి 11.58 గంటలు. అంటే డూమ్స్‌డే గడియారం ప్రకారం వినాశనానికి ఈ ప్రపంచ రెండు నిమిషాల దూరంలో ఉందని అర్థం.

**ఐపీఎల్ వేలం**

ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 11వ సీజన్ కోసం 2018 జనవరిలో బెంగళూరులో నిర్వహించిన క్రీడాకారుల వేలంపాటలో ఇంగ్లండ్ ఆల్ రౌండర్ బెన్‌స్టోక్స్ అత్యధికంగా రూ. 12.50 కోట్ల ధర పలికాడు. ఇతడిని రాజస్థాన్ రాయల్స్ జట్టు కొనుగోలు చేసింది. గతేడాది వేలంలో కూడా ఇతడే అత్యధికంగా రూ. 14.50 కోట్ల ధర పలకడం విశేషం. తాజా వేలంలో గుజరాత్ పేసర్ జైదేవ్ ఉనద్కత్ భారత క్రికెటర్లలో అత్యధిక ధర (రూ. 11.5 కోట్లు) పలికాడు. ఇతడిని కూడా రాజస్థాన్ జట్టే కొనుగోలు చేసింది.

**మెన్సాఐక్యూ పరీక్షలో మెహుల్ గార్గ్**

తెలివితేటలకు కొలమానంగా భావించే 'మెన్సాఐక్యూ' పరీక్షలో మెహుల్ గార్గ్ అనే బాలుడు 162 స్కోర్ సాధించాడు. దశాబ్దంలోనే ఇంతటి స్కోర్ సాధించిన పిన్న వయస్కుడిగా (10 ఏళ్లు) 2018, జనవరిలో రికార్డు సృష్టించాడు. భారతీయ మూలాలున్న ఈ బాలుడు లండన్ నివాసి.

**రచయిత: సీహెచ్. కృష్ణప్రసాద్**

www.eenadupratibha.net
www.eenadupratibha.net